క్లుప్తంగా

పోచాగౌడ్ సేవలు మరువలేనివి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు పోచాగౌడ్ సేవలు మరవలేనివని వెల్లుట్ల జడ్పీ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వెల్లుట్ల జెడ్పీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులను నిర్వర్తించిన ఉపాధ్యాయుడు పోచాగౌడ్ పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు నరేష్ తదితరులున్నారు.

1న మహాజన సభ

తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో జులై 1వ తేదీన అత్యవసర మహాజన సభ న్విహించనున్నట్లు తాడ్వాయి సింగిల్ విండో చైర్మన్ కపిల్‌రెడ్డి, పర్యవేక్షణ అధికారి నగేష్ తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభం అవుతుందన్నారు.

కూలీలకు జీవనభృతి ఇవ్వాలి



రామారెడ్డి : శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం తేవాలని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం రామారెడ్డి ధర్నా నిర్వహించి తహసీల్దార్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ. 2016 పెన్షన్ అందించాలన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు రమేష్, కామారెడ్డి డివిజన్ కమిటీ సభ్యులు ప్రకాశ్ తదితరులున్నారు.

వంటగది నిర్మాణానికి శంకుస్థాపన



బీబీపేట : మండలంలోని తుజాల్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట గది నిర్మాణానికి గానూ అదే గ్రామానికి చెందిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తన నిధుల నుండి రూ. 5 లక్షల కేటాయించారు. దీంతో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు శనివారం గది నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, ఎంపీపీ బాలమణి, హెచ్ఎం అశోక్, జీపీ కార్యదర్శి ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల ఆందోళన



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఉన్న ప్రైవేట్ స్కూల్‌లో అధిక ఫీజుల వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు శనివారం ఆందోళన చేశారు. పాఠశాలలో యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు. నర్సరీ పిల్లలకే రూ. లక్షకు పైగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. డీఈవో ఎంతవో పట్టించుకోవట్లేదని,రాష్ట్ర అధికారులు విచారణ చేయాలన్నారు. ఎస్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి భరత్, బీవీఎం జిల్లా అధ్యక్షుడు ప్రసన్న కుమార్, ఉపాధ్యక్షులు బుల్లెట్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు



కామారెడ్డి టౌన్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని భవిత స్కూల్‌లో విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. జిల్లాలోని 40 పాఠశాలల నుంచి 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.విజేతలకు బహుమతులు అందించారు. జిల్లా సైన్స్ అధికారి సిద్దిరామిరెడ్డి, జీసీఈవో ఉమారాణి, క్వాలిటీ కోఆర్డినేటర్ వేణు, ఎఫ్‌పీఎస్‌టి జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

బంజార సమ్మేళనాన్ని సక్సెస్ చేయాలి



కామారెడ్డి టౌన్ : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం జరిగే జాతీయ గోర్ బంజారా సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి, బంజార సంఘాల నాయకులు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. నునావత్ గణేష్ నాయక్, రాణా ప్రతాప్ రాథోడ్, వినోద్ నాయక్ తదితరులున్నారు.

పదెకరాల్లోపే రైతుబంధు ఇవ్వాలి



రామేశ్వర్‌పల్లిలో విండో మహాజన సభలో పాల్గొన్న ప్రతినిధులు



రాజంపేట సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ నల్లవెల్లి అశోక్

భిక్కనూరు : పదెకరాల్లోపు భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని పలు గ్రామాల రైతులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన సభల్లో రైతులు పాల్గొని రైతుభరోసాపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పంటలు సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్‌లు లింగాల కిష్టాగౌడ్, సిద్దరాములు, భిక్కనరు, రామేశ్వర్‌పల్లి, తిప్పాపూర్, పెద్దమల్లారెడ్డి, బస్వాపూర్, జంగంపల్లి సొసైటీలలో జరిగిన సభల్లో చైర్మన్లు భూమయ్య, భూంరెడ్డి, వెంకటరెడ్డి, రాజాగౌడ్, సహకార శాఖ రిజిస్ట్రార్ వెంకటరెడ్డి, క్లస్టర్ అధికారి రమేశ్, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, ఏవో రాధ తదితరులున్నారు.

సాగు భూమికే..

రాజంపేట : పంటలు సాగు చేసే భూములకు మాత్రమే రైతుబంధు అందించాలని రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శనివారం రాజంపేట, ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. కోఆపరేటివ్-డీఆర్ఏటీసీ రాంమోహన్ సమక్షంలో రైతులు తమ అభిప్రాయాలు తెలిపారు. సహకార సంఘాల అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్, కంది శివరాములు, మానిటరింగ్ అధికారి మమత, డీఏఓ అపర్ణ, ఏఓ సుప్రజ్యోతి తదితరులున్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్

బాన్సువాడ : పట్టణంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ పరిశీలించారు. వర్షకాలం దృష్ట్యా ప్రధాన రహదారి పక్కన గల డ్రెయినేజీల్లో చెత్త నిండిపోవడంతో చెత్తను, మురికిని తీయించారు. డ్రెయినేజీలు శుభ్రం చేయించారు. డ్రెయినేజీలు దోమల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్ వేయించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. చెత్తను డ్రెయినేజీల్లో వేయవద్దని పట్టణవాసులకు సూచించారు. శానిటేషన్ సిబ్బంది హన్మాండ్లు, సతీష్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

భిక్కనూరులో తైబజార్‌కు వేలం



భిక్కనూరులో వేలంపాట నిర్వహిస్తున్న ఎంపీడీవో



పిట్లంలో..

భిక్కనూరు : మండల కేంద్రంలో తైబజార్‌కు శనివారం వేలంపాట నిర్వహించారు. స్థానిక జీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేలంపాటలో మండల పంచాయతీ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించినట్లు జీపీ కార్యనిర్వహణ అధికారి మహేశ్‌గౌడ్ తెలిపారు. వారాంతపు సంతను పట్టణానికి చెందిన నంద సిద్దేశ్ రూ.5.70 లక్షలకు, రోజువారీ సంత పట్టణానికి చెందిన నంద రాములు రూ.4.05 లక్షలకు దక్కించుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తునికి వేణు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రమైన పిట్లం జీపీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో కమలాకర్ ఆధ్వర్యంలో శనివారం 9 నెలల కోసం తైబజార్ వేలం నిర్వహించారు. బాన్సువాడకు చెందిన రాజేశ్ అత్యధికంగా 8.89 లక్షలు వేలం నిర్వహించామని జీపీ కార్యదర్శి యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జీపీ అధికారి బ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు పోషకాలు అందాలి



బిచ్కుంద(జుక్కల్) : పిల్లలు ఎదగడానికి అన్ని రకాల పోషకాలు ఎంతో అవసరం ఉందని తల్లిదండ్రులు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సీడీపీవో సునంద అన్నారు. శనివారం మెట్టుతండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల బరువు, ఎత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండాలో ఇంటింటికీ వెళ్లి చిన్న పిల్లలను గుర్తించి పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్‌వైజర్ కొమురవ్వ, టీచర్, ఆయా పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత



నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని గుంతలను శనివారం మట్టి, మొరంతో పూడ్చి వేయించారు. స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరంతో పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అస్పత్‌వార్ అరుణ్, ఇమ్రాన్ ఖాన్,లక్ష్మణ్ పటేల్, విఠల్, సాయి తదితరులు ఉన్నారు.

మహిళా శక్తిని పెంచాలి



దోమకొండ : మహిళా సంఘాల ద్వారా జీవనోపాధులు కల్పించి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా చూడాలని దోమకొండ మండల సమాఖ్య తీర్మానించింది. శనివారం మండల సమాఖ్య అధ్యక్షురాలు గౌర లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రతి సభ్యురాలికి బ్యాంక్ ద్వారా ఇన్సూరెన్స్ కట్టించి సమాజిక భద్రత కల్పించాలన్నారు. బ్యాంకు స్త్రీనిధి రుణాలు 100 శాతం రికవరీ జరుగాలని కోరారు. సమావేశంలో ఐకేపీ డీపీఎం వకుళ, రవీందర్‌రావ్, ఎపీఎం రాజు, గ్రామసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

డీఈవోకు సన్మానం



కామారెడ్డి అర్బన్ : పీఈటీలకు బదిలీలతో కూడిన ప్రమోషన్లు ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రటానికి పాలాభిషేకంతో పాటు డీఈవో రాజును వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం సభ్యులు ఇందిరాగాంధీ స్టేడియంలో సన్మానించారు. పారదర్శకంగా బదిలీలు, స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు ఇచ్చిన డీఈవోను అభినందించారు. ఈ కార్యక్రమంలో పేటా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఆర్. వెంకటేశ్వరగౌడ్, ఎస్.మధుసూదన్‌రెడ్డి, ప్రతినిధులు తదితరులున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ



దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని శనివారం జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ కృషితో ఆస్పత్రి నిర్మాణం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కొరత ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. వెంటనే జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ జిల్లా వైద్యాధికారి విజయలక్ష్మితో ఫోన్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారం మధు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి కోసమే పార్టీ మార్పు



బాన్సువాడ : మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డిని శనివారం బాన్సువాడలో పలువురు నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటిసారిగా భాస్కర్‌రెడ్డి బాన్సువాడకు రావడంతో నియోజకవర్గంకు చెందిన పోచారం అభిమానులు, అనుచరులు ఆయనను కలిశారు. నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు కొనసాగాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ జుబేర్ తదితరులు ఉన్నారు.

డీఎస్ మృతి పట్ల సంతాపం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు డీఎస్ మృతి పట్ల ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. డీఎస్ శనివారం ఉదయం మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అమెరికాలో డీఎస్‌కు నివాళి

కామారెడ్డి అర్బన్ : డీఎస్ మృతి తీరని లోటని భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల అనంత రాములు అన్నారు. అమెరికా టెక్సాస్ రాష్ట్రం ఆస్టిన్ పర్యటనలో ఉన్న అనంతరాములు అక్కడి నుంచి డి.శ్రీనివాస్ మృతికి సంతాపం తెలిపారు. అమెరికాలోని తెలంగాణ ప్రజలు ధర్మపురి శ్రీనివాస్ సేవలు గుర్తు చేసుకొని సంతాపం తెలిపారని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం



కామారెడ్డి క్రైం : కలెక్టరేట్‌లోని సీపీవో కార్యాలయంలో 18 వ జాతీయ గణాంక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఓ రాజారాం మాట్లాడుతూ డేటా కలెక్షన్ ఫర్ డిసిషన్ మేకింగ్ అనే అంశంపై వివరించారు. రిటైర్డ్ గణాంకాధికారి దత్తాత్రి, అధికారులు శేఖర్ రెడ్డి, శివకుమార్, లక్ష్మణ్, కిషన్, ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

రాజంపేట : చట్టాలు, హక్కులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టం జరిగితే కోర్టు సాయం పొందవచ్చని అలాగే నష్ట పరిహారం కూడా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి, కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, న్యాయవాది సలీం, ఎస్సై సంపత్ తదితరులున్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి





తాడ్వాయిలో మొక్క నాటుతున్న బీజేపీ ఎల్లారెడ్డి ఇన్‌చార్జి బాణాల లక్ష్మారెడ్డి, పాల్వంచలో..



లింగంపేటలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బీజేపీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన శనివారం తాడ్వాయి మండలంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఏక్‌పేడ్ మా కా నామ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులతో కలసి మొక్కలను నాటారు. శబరిమాత ఆశ్రమం, కృష్ణాజీవాడిలోని ప్రభుత్వ పాఠశాల, ఎర్రాపహాడ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవిందర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు తదితరులున్నారు.

మాచారెడ్డి : పాల్వంచ మండల కేంద్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ఏక్ పేడ్ మా కా నామ్ కార్యక్రమంలో భాగంగా భాగంగా పాల్వంచ మండల కేంద్రంలో శనివారం బీజేపీ నాయకులు మొక్కలు పంపిణీ చేశారు. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తోట బాల్ రాజు, పాల్వంచ మండల శాఖ అధ్యక్షుడు పోసు అనిల్, నాయకులు మదనాల శ్రీనివాస్ నరేష్, సత్యం, రాజు ఉన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం బీజేపీ నాయకులు లింగంపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం పరిసరాల్లో మొక్కలు నాటారు. అలాగే ఇంటింటికీ పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కోకన్వీనర్ దత్తురాం, ప్రధాన కార్యదర్శి రాంచందర్, ఎల్లేశం తదితరులున్నారు.

మొక్కను బతికించేందుకు అవస్థలు

- ముఖం చాటేసిన వరుణుడు
- బిందెలతో నీళ్లు పోస్తున్న రైతులు



మొక్కలకు నీళ్లు పోస్తున్న మహిళా రైతులు

మద్నూర్(జుక్కల్): వానాకాలం సీజన్ ప్రారంభమై 20 రోజులు దాటుతున్నా భారీ వర్షాల జాడ లేకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. పత్తి మొక్కలు ఎండిపోయే పరిస్థితి రావడంతో వాటిని బతికించుకునేందుకు రైతులు బిందెలతో మొక్కమొక్కకూ నీరందిస్తున్నారు. మండలంలోని అవాల్‌గావ్ శివారులో శనివారం రైతులు ఎడ్ల బండ్లపై ట్యాంకుల్లో బోర్ల వద్ద నీరు నింపుకొని కూలీల సహాయంతో మొక్కమొక్కకూ మగ్గులతో, బిందెలతో నీరు పోశారు. గత పదిహేను రోజులు క్రితం వాన పడడంతో రైతులు పత్తి గింజలు వేశారు. నేలలోని తడికి పత్తి విత్తానాలు మొలకెత్తాయి. ఆ తరువాత వర్షాలు ముఖం చాటేయడంతో ఇప్పుడు వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో విత్తనాలు నాటిన రైతుల్లో చాలా మంది ఆ గింజలు చనిపోకుండా ఉండేందుకు బిందెలతో నీళ్లు పోస్తున్నారు.మండలంలోని మరికొన్ని గ్రామాల్లో వర్షం ఒక్కసారి కూడా కురవక పోవడంతో విత్తనాలు వేయకుండా ఉండిపోయారు.

'ఫిర్యాదు రాగానే స్పందించాలి'



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి

కామారెడ్డి టౌన్: డయల్ 100 కు ఫిర్యాదు రాగానే పోలీసులు వెంటనే స్పందించాలని అడిషనల్ ఎస్పీ కె.నరసింహారెడ్డి సూచించారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్, పెట్రోకారు సిబ్బందికి శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదు రాగానే క్షణాల్లో స్పందించి క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసి సంబంధిత స్టేషన్ అధికారికి పూర్తి నివేదికను అందజేయాలన్నారు. బాధితులకు తగు న్యాయం చేయాలన్నారు. నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించడానికి కీలకపాత్ర పోషించాలన్నారు. సమావేశంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు బ్లూకోల్ట్స్, పెట్రోకారు సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఆలయ అభివృద్ధికి విరాళం



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనృసింహాస్వామి ఆలయ అభివృద్ధి కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఎండ్రాల రవీందర్ రావు లావణ్య దంపతులు వారి కుమార్తె అనన్యకు ప్రభుత్వ వైద్యురాలుగా ఉద్యోగం రాగావచ్చినందుకు శనివారం ఆమె మొదటి నెల వేతనం రూ.16,016 లు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ ఆలయ అర్చకులు సిబ్బంది ఉన్నారు.

బ్రహ్మంగారి ఆలయానికి ఎంపీపీ విరాళం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణం దేవునిపల్లి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణానికి మాచారెడ్డి ఎంపీపీ ఎల్ నర్సింగారావు రూ. 10,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, దాత నర్సింగరావు ప్రతినిధి మాజీ కౌన్సిలర్ ఎస్.రాం మోహన్ పాల్గొన్నారు.

వర్షాల కోసం భజనలు, అన్నదానం



నిజాంసాగర్(జుక్కల్) : వరుణదేవుడు కరుణించి వర్షాలు కురవాలని కోరుతూ శనివారం మహమ్మద్‌నగర్ మండలంలోని నర్వ గ్రామ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులు సింధూర అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం చేశారు.

సంక్షిప్తం

యువకుడి రక్తదానం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డికి చెందిన 14ఏళ్ల బాలుడి గుండె అపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా పట్టణ బీజేవైఎం నాయకుడు మ్యాదరి రాకేష్ రక్తం దానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త బాలు, చైర్మన్ రాజన్న అభినందించారు.

బిచ్కుందలో వైద్య శిబిరం

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని గుండెనెమ్లి గ్రామంలో శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. వైద్యుడు విక్రమ్ కుమార్, డాక్టర్ ఉమాకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఎంపీటీసీ సభ్యుడు సిద్దిరాములు, గ్రామ పెద్దలు రాంరెడ్డి, కిష్టారెడ్డి తదితరులున్నారు.

నేడు రైతు మహాజన సభ

బీబీపేట: మండల వ్యవసాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో నేడు రైతు మహాజన సభ నిర్వహిస్తున్నట్లు డీసీఎంఎస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ఎం ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం అవుతుందన్నారు.

రేపు ఇసుక వేలం

పిట్లం(జుక్కల్): తీజ్ చేసిన మూడు ట్రాక్టర్ల ఇసుక నిల్వను తహసీల్ కార్యాలయం ఆవరణలో జూలై 1న వేలం వేయనున్నట్లు తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. తహసీల్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. ఈనెల 21వ తేదీన మండల కేంద్రంలో సీజ్ చేసిన ఇసుకను వేలం వేయనున్నామని, సోమవారం ఉదయం 11గంటలకు వేలం పాట ప్రారంభమవుతుందని తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని సిర్‌సముందర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త డాక్టర్ భాను శిరీష తన చేతుల మీదుగా 22 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విమల, మాజీ సర్పంచ్ తదితరులున్నారు.

విద్యార్థుల వినూత్న ప్రదర్శన



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం సందర్భంగా శనివారం విద్యార్థులు ఓం ఆకారంలో వినూత్న ప్రదర్శన నిర్వహించారు. అలాగే హెచ్ఎం మాన్సింగ్ విద్యార్థులకు పలకలు పంపిణీ చేసి అక్షరాభ్యాసం చేయించారు.

జీపీ రికార్డుల పరిశీలన

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని హజ్గుల్, శెట్లూర్ జీపీ కార్యాలయాన్ని శనివారం ఎంపీడీవో గోపాల్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. గ్రామంలోని ఆయా విధుల్లో మురికి కాలువలు, రోడ్లు పరిశీలించారు. పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేయించాలని కార్యదర్శులను ఆదేశించారు.